# <u>స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **ది.30-10-2024** బుధవారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 28-10-2024.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/74- ది.30-09-2024 సోమవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/75- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ Roc.No.349/2015-J2, dt.31-12-2015 ప్రకారము రూ.5,00,000/-లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి ర్యాటిఫికేషన్ తీసుకొనవలసినదిగా తెలియచేసియున్నారు. గవర్నమెంటు వారి ఉత్తర్వులను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్సు డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2024-25 ఆర్థిక సంవత్సరముల నందు టెక్నికల్ రిజిష్టరుల ప్రకారం పరిపాలనా ఆమోదము పొందిన 20-08-2024 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతి పై చేపట్టబడిన అత్యవసరమైన 24 పనులు మరియు ఆడిట్ విభాగముచే పంపబడిన ఒక పని వెరసి మొత్తము 25 పనుల వివరములు తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్సు డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2024-2025 ఆర్థిక సంవత్సరముల నందు టెక్నికల్ రిజిష్టరుల ప్రకారం పరిపాలనా ఆమోదము పొంది నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసరమైన 25 పనుల వివరములు జతపరచి స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.
(Rc.E11-112431/2024)

*(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.59, తేది.30-09-2024 నందు వాయిదా వేయడమైనది)*

3/76- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/- లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి అనుమతి తీసుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్ట్మెంట్ వారి U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt.13.08.2024 ద్వారా పైన తెలిపిన నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్సు డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు ది.29.01.2024 నుండి 31-07-2024 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతిలో ఆమోదము పొందిన 151 అత్యవసర పనుల వివరములను తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్సు డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు ది.29.01.2024 నుండి 31-07-2024 వరకు నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 151 పనులు రూ.602.17 లక్షలు వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి స్థాయీ సంఘము వారి Ratification ఆమోదము కొరకు ఉంచటమైనది.

అందుపై స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2024-2025/50, Dt.30-08-2024 నందు "సంబంధిత అధికారులు పరిశీలించి పూర్తి నివేదికతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించియున్నారు ".

సదరు తీర్మానము ప్రకారము 151 పనులు వివరముల పూర్తి సమాచార పట్టికను ఈ ప్రియాంబులుతో జతపరచి వర్క్స్ డివిజన్-3 నందు తీసుకున్న ముందస్తు చర్యలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.
(ఆర్.సి.EE3-101422/2024)

*(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.65, తేది.30-09-2024 నందు వాయిదా వేయడమైనది)*

4/77- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గతములో 18 రెసిడెన్షియల్ వెల్ఫేర్ కాలనీలలో పారిశుద్ధ్య నిర్వహణ నిమిత్తం 41 మంది పారిశుద్ధ్య పనివారలను సదరు RWA వారే నియమించుకొని, అందుకు అగు మొత్తము వ్యయములో కార్పొరేషన్ వారు 50% మరియు RWA కాలనీ వారు 50% కంట్రిబ్యూషన్ చెల్లింపు పద్ధతిపై పనివారలకు వేతనములు చెల్లించుట జరుగుచున్నది. ఆ తదుపరి జూన్-2021 నుండి సదరు RWA లను నిలుపుదల చేయడమైనది.

ప్రస్తుతము ఆరు (6) రెసిడెన్షియల్ వెల్ఫేర్ కాలనీల వారు మాత్రమే ముందుకు వచ్చి 50% కంట్రిబ్యూషన్ చెల్లింపు పద్ధతిపై పారిశుద్ధ్య పనివారలను వారి కాలనీలలో నియమించుటకు అంగీకరించినారు. సదరు 6 రెసిడెన్షియల్ వెల్ఫేర్ కాలనీలలో మొత్తము 19 మంది పారిశుద్ధ్య పనివారలను నియమించవలసివున్నది. ప్రస్తుతము గవర్నమెంట్ వారి ఉత్తర్వుల ప్రకారం పారిశుద్ధ్య పనివారికి ఒక్కరికి నెలకి రూ.21,000/-లు చొప్పున చెల్లించవలయును. కావున 19 మంది పారిశుద్ధ్య పనివారలకు ఒక్క నెలకు రూ.3,99,000/- చొప్పున, సంవత్సరముకు అగు ఖర్చు మొత్తము రూ.47,88,000/- అగును. ఇందు కార్పొరేషన్ వారి వాట 50% ప్రకారము ఒక్క నెలకు రూ.1,99,500/-లు చొప్పున సంవత్సరమునకు రూ.23,94,000/-ల మొత్తమును చెల్లించవలసివున్నది. సదరు ఆరు (6) రెసిడెన్షియల్ వెల్ఫేర్ కాలనీల వివరములను ఈ క్రింద తెలియజేయటమైనది.

| Sl No. | Div. No. | Name of the RWA | No. of Workers allotted | Wages payable to each worker per month | Total Monthly wages payable | 50% Contribution Per Month | Total yearly 50% Contribution |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 10 | Teachers Colony Welfare Association | 4 | 21000 | 84000 | 42,000 | 5,04,000 |
| 2 | 10 | Kasturi Poornachandra Rao Nagar Welfare Committee | 3 | 21000 | 63000 | 31,500 | 3,78,000 |
| 3 | 10 | Sri Vasavi Kanyaka Parameswari Colony Welfare Association | 3 | 21000 | 63000 | 31,500 | 3,78,000 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 4 | 8 | Sri Raghu Rama Street Welfare Association | 2 | 21000 | 42000 | 21,000 | 2,52,000 |
| 5 | 8 | The Sai Nagar Welfare Association | 1 | 21000 | 21000 | 10,500 | 1,26,000 |
| 6 | 10 | R.T.C Colony Vasula Welfare Committee | 6 | 21000 | 126000 | 63,000 | 7,56,000 |
| | | Total | 19 | | 3,99,000 | 1,99,500 | 23,94,000 |

కావున, పైన తెలియజేసిన విధముగా సదరు 6 రెసిడెన్షియల్ వెల్ఫేర్ కాలనీలలో 50% కంట్రిబ్యూషన్ చెల్లింపు పద్ధతిపై 19 మంది పారిశుధ్య పనివారలను RWA వారే ఒక్క సంవత్సర కాలమునకు నియమించుకొనుటకుగాను మరియు సదరు 19 మంది పారిశుధ్య పనివారలకు చెల్లించవలసిన మొత్తము ఖర్చులో కార్పొరేషన్ వారి వాట 50% ప్రకారము ఒక్క నెలకు రూ.1,99,500/-లు చొప్పున సంవత్సరమునకు రూ.23,94,000/-ల మొత్తమును నగరపాలక సంస్థ జనరల్ ఫండ్సు నుండి చెల్లించుటకు గాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.F2-114064/2020)

5/78- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రామలింగేశ్వర నగర్‌లో ప్రస్తుతం ఉన్న 10 MLD STP 2005లో ప్రారంభించబడినది. సదరు STP విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మరియు తాడిగడప మునిసిపాలిటీ సరిహద్దులో ఉన్నందున STP యొక్క ఆపరేషన్ & నిర్వహణ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా నిర్వహించబడుతుంది.

సదరు STP ప్రాంతానికి సమీపంలో ఉన్న చుట్టుపక్కల ప్రజలు దుర్వాసన / మీథేన్ / H2 వాసన వచ్చున్నది అని ఫిర్యాదులు చేయుచున్నారు. దీనిపై గౌరవ ఎమ్మెల్యే శ్రీ గద్దె రామ్మోహన్, విజయవాడ తూర్పు (NTR), గౌరవ ఎమ్మెల్యే శ్రీ బోడే ప్రసాద్, పెనమలూరు (కృష్ణా), గౌరవ డిప్యూటి మేయర్ మరియు కార్పొరేటర్ క్షేత్రస్థాయి పరిశీలనలో బాగముగా దుర్వాసన నియంత్రించే చర్యలు వెంటనే తీసుకోవాలని VMC అధికారులకు తెలియపరిచారు.

అలాగే సదరు STPకు దుర్వాసన నియంత్రణ చర్యలు తీసుకోవాలని 13వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ.ఎం.వెంకట ప్రసాద్ వారు 28-08-2024న జరిగిన గౌరవ కౌన్సిల్‌కు ఒక ప్రతిపాదనను సమర్పించారు. దీని కోసం కౌన్సిల్ C.R No.MC/2024-25/170, Dt.28-08-2024 ప్రకారము తీర్మానాన్ని ఆమోదించడమైనది.

దీనిపై ఉన్నతాధికారుల సూచనల మేరకు రామలింగేశ్వర నగర్ లోని 10 MLD STP నుండి మురుగునీటిని శుద్ధి చేసే ప్రక్రియలో వచ్చే దుర్వాసనను నియంత్రించడానికి బయోలాజికల్ వాసన నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించడమైనది. దీని ప్రకారం మూడు పోటీ కొటేషన్‌లు తీసుకొని వాటిలో అత్యల్ప కొటేషన్ (SSR లో కవర్ చేయబడనవి) రేట్ల ఆధారంగా అంచనాలు తయారు చేయడమైనది.

పైన తెలిపిన ప్రకారము Supply, installation and trail run of packaged Biological Odor Control system - IBOxR42 at 10MLD STP Ramalingeswara Nagar in Circle-III area" అను పనికి GST@18%, QC@1.99%, QC పై GST@౦.181% మరియు NAC@0.1% తో అన్ని పన్నులు కలిపి తయారు చేసిన అంచనా మొత్తము రూ.49,50,000/- (అక్షరాల నలబై తొమ్మిది లక్షల యాబై వేలు మాత్రమే) ను విజయవాడ

నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ 2024-25 బడ్జెట్ (230-50-07) అంచనాలలో రూ.8,00,00,000/- కేటాయించిన & మంజూరు చేయబడిన బడ్జెట్ నుంచి వెచ్చించుటకు మరియు పరిపాలన అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.
(ఆర్ సి. E3-116018/2024)

6/79- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వర్క్స్ డివిజన్-3 నందు మంచి నీటి కుళాయి కనెక్షన్లకు సంబంధించి నీటి కుళాయి కనెక్షన్లు లేకుండా పన్ను వచ్చుచున్నది మరియు మీటర్ కనెక్షన్ తీసుకొనుట వలన పాత పన్ను మరియు కొత్త మీటర్ మీదను కలిపి రెండు నీటి పన్నులు వచ్చుచున్నవి అని అర్జీలు వచ్చి ఉన్నవి. ఈ విధముగా మంచి నీటి కనెక్షన్ లేకుండ నీటి పన్ను వచ్చుచున్నది అని మొత్తముగా 6 అర్జీలు వచ్చి ఉన్నవి. ఈ యొక్క అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించగా మంచినీటి కుళాయి కనెక్షన్ లేకుండా పన్ను వచ్చుచున్నవి అని గుర్తించటమైనది.

ఇందుపై నీటి కుళాయి కనెక్షన్ ను ఆన్ లైన్ లో తొలగించుటకు ప్రస్తుతం ఉన్న బకాయి మొత్తము చెల్లించిన పిదప మాత్రమే వీలు పడుతుంది కానీ నీటి కుళాయి కనెక్షన్ లేకుండా నీటి పన్ను చెల్లించుటకు అర్జీదారులు నిరాకరించియున్నారు.

ఇందు నిమిత్తం పైన తెలిపిన విధంగా వర్క్స్ డివిజన్-3 పరిధిలోని 6 కనెక్షన్లకు సంబంధించి పంపు లేకుండా పన్ను వచ్చుచున్న (వివరములు జతపరచడమైనది) బకాయిలను తొలగించి కుళాయి కనెక్షన్ లేని వారికి ఇక పై నీటి పన్ను రాకుండా చేయుటకు అనుమతి కోరుచూ తయారు చేసిన ప్రియాంబుల్ స్థాయీ సంఘము వారికి సమర్పించడమైనది.

వివరములు జతపరచడమైనది.
(Rc.EE-III-111913/2022)

7/80- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-2 పరిధిలో గల అజిత్ సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంట్ నందు యాంటీ రాబిస్ వాక్సినేషన్ మరియు యానిమల్ బర్త్ కంట్రోల్ ఆపరేషన్స్ జరుపుకొనుటకు ప్రస్తుతము 220 డాగ్ కెన్నెల్స్ అందుబాటులో ఉన్నవి. ఎగ్జిక్యూటివ్ అథారిటీ ఆదేశముల ప్రకారము ప్రతిరోజు 100 యానిమల్ బర్త్ కంట్రోల్ ఆపరేషన్స్ జరుపుకొనుటకు వీలుగా 280 డాగ్ కెన్నెల్స్ నిర్మించవలసినదిగా కోరియున్నారు. ప్రస్తుతము 100 డాగ్ కెన్నెల్స్ నిర్మించవలసినదిగా ఆదేశించియున్నారు.

కావున సదరు యాంటీ రాబిస్ వాక్సినేషన్ మరియు యానిమల్ బర్త్ కంట్రోల్ ఆపరేషన్స్ చేయుటకు నూతన 100 డాగ్ కెన్నెల్స్ నిర్మాణము చేయుట కొరకు రూ.45.06 లక్షలతో అంచనాలను తయారు చేయటమైనది.

| Sl.No. | Name of the Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of New Dog kennels (100 Nos.) at ABC Operation center, Ajithsinghnagar. | 45.06 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E11-116302/2024)

8/81- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-2 పరిధిలో గల అజిత్ సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంట్ నందు యాంటీ రాబిస్ వాక్సినేషన్ మరియు యానిమల్ బర్త్ కంట్రోల్ ఆపరేషన్స్ జరుపుకొనుటకు ప్రస్తుతము 220 డాగ్ కెన్నెల్స్ అందుబాటులో ఉన్నవి. ఎగ్జిక్యూటివ్ అథారిటీ ఆదేశముల ప్రకారము ప్రతిరోజు 100 యానిమల్ బర్త్ కంట్రోల్ ఆపరేషన్స్ జరుపుకొనుటకు వీలుగా 280 డాగ్ కెన్నెల్స్ నిర్మించవలసిందిగా కోరియున్నారు. ప్రస్తుతము నూతనముగా 100 డాగ్ కెన్నెల్స్ ఏర్పాటు చేయుటకు వీలుగా G.I షెడ్ నిర్మాణము చేయవలసినదిగా కోరియున్నారు.

కావున సదరు యాంటీ రాబిస్ వాక్సినేషన్ మరియు యానిమల్ బర్త్ కంట్రోల్ ఆపరేషన్స్ చేయుటకు ప్రస్తుతము 100 డాగ్ కెన్నెల్స్ ఏర్పాటు చేయుట కొరకు G.I షెడ్ నిర్మాణము చేయుటకు రూ.48.19 లక్షలతో అంచనాలను తయారు చేయటమైనది.

| Sl.No. | Name of the Work | Estimate Amount (Rs. in Lakhs) |
| --- | --- | --- |
| 1 | Providing GI Roof shed to New Dog kennels (100 Nos.) at ABC Operation center, Ajithsinghnagar. | 48.19 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్థాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E11-116301/2024)

9/82- విజయవాడ నగరపాలక సంస్థ సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-09-2024 నుండి ది.30-09-2024వ తేదీ వరకు ముగియు కాలములకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.
[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**దీ.30-10-2024వ తేదీ బుధవారం సాయంత్రం గం.4.00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

***

10/83- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో డివిజన్ నెం.39, గుప్తా సెంటర్, విద్యాధరపురం నందు VMC షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.1, 2, 3 & 4 షాపులను లీజుకు కేటాయించుటకు దీ.22-09-2024న దినపత్రిక నందు ప్రకటన జారీ చేసి, దీ.08-10-2024న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా షాపు నెం.2కు రెండు (2) టెండర్లు, షాపు నెం. 1, 3 & 4లకు సింగిల్ టెండర్లు దాఖలు అయినవి. సదరు టెండరు-కం-బహిరంగ వేలము నందు షాపుల వారీగా ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ మరియు టెండరుదారులు ఆఫర్ చేసిన గుడ్ విల్ తదితర వివరములను ఈ క్రింది తెలిపిన పట్టికలో పేర్కొనడమైనది.

| వ నెం. | షాపు నెం. | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరు లో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** | **8** | **9** |
| 1 | 2 | Thamatam Durga,<br>W/o T.Hanumantha Rao,<br>D.No.1-3/4-218,<br>Four Pillar Centre,<br>Vidyadhara Puram, VJA.<br>Cell No.9441517515. | 3,52,000/- | **3,60,002/-** | 3,58,000/- | 88,000/- | **7,600/-** | Highest Bidder |
| 2 | | Thamatam Hanumantha Rao,<br>S/o Ranga Rao,<br>D.No.1-3/4-218,<br>Four Pillar Centre,<br>Vidyadhara Puram, VJA.<br>Cell No.8008373430. | 3,52,000/- | 3,54,624/- | 3,57,000/- | 88,000/- | **7,600/-** | Single Bidder |
| 3 | 1 | Thamatam Hanumantha Rao,<br>S/o Ranga Rao,<br>D.No.1-3/4-218,<br>Four Pillar Centre,<br>Vidyadhara Puram, VJA.<br>Cell No.8008373430. | 3,52,000/- | **3,60,000/-** | 3,57,000/- | 88,000/- | **7,600/-** | 2nd Highest Bidder |
| 4 | 3 | Kandakatla Yamuna Naga Kameshwari Devi,<br>W/o K.Ajay,<br>D.No.12-54, SR Towers,<br>Krishna Nagar,<br>Autonagar Bus Terminal Backside,<br>VJA-520007.<br>Cell No.9703882228. | 3,52,000/- | **3,59,000/-** | 3,57,000/- | 88,000/- | **7,600/-** | Single Bidder |
| 5 | 4 | Juluru Sowjanya Srilakshmi,<br>W/o J.S.R.Subba Rao,<br>D.No.1-4/5A-1A,<br>RK Public School Road,<br>Vidyadhara Puram,<br>VJA-12.<br>Cell No.9866939994,<br>9121716180. | 3,52,000/- | 3,57,500/- | **3,58,500/-** | 88,000/- | **7,600/-** | Single Bidder |

పై పట్టికలో వివరించబడిన గుడ్ విల్ హెచ్చు మొత్తము ఆఫర్ చేయబడిన వివరములను Column No.5 & 6లలో పేర్కొనబడినది.

పైన తెలియజేయబడిన Column No.2లో చూపబడిన షాపులకు టెండరు-కం-బహిరంగ వేలములో హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన టెండరుదారులు (Column No.5 & 6లో చూపబడిన) మరియు వారి యొక్క టెండర్లను ఆమోదించిన యెడల, సదరు టెండరుదారుల నుండి బ్యాలెన్సు గుడ్ విల్ మరియు మొత్తము గుడ్ విల్ పై GST @ 18% మరియు 6 నెలల అద్దె సెక్యూరిటీ డిపాజిట్ లతో పాటు, ఎలక్ట్రిసిటీ డిపాజిట్ ఒక షాపునకు రూ.15,000/-ల చొప్పున నగరపాలక సంస్థ, ఇంజనీరింగ్ విభాగమునకు చెల్లించే విధముగా, తదుపరి అమలులో వున్న GST రేట్లతో కలిపి Column No.8 లో చూపబడిన నెలసరి అద్దె చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N1-108499/2024 – E.No.62534)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

D-L-12

## పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి కె.వసంత లక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ చైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది: 30-10-2024**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.30-10-2024 బుధవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ. 19/11/24

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
" కమీషనరు గారి టేబుల్ నకు.

19/11/24 M3 i/c 19/11/24

**ది.30-10-2024న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/74 | ధృవీకరించడమైనది. |
| 2/75 | వాయిదా వేయడమైనది. |
| 3/76 | 151 నామినేషన్ వర్కులలో (సీరియల్ నెం.44) వర్కు నెం.44 కు బిల్లు చెల్లింపు నిలుపుదల చేయుచూ మిగిలిన వర్కులను ఆమోదించుచూ సదరు నిలుపుదల చేసిన వర్కు తాలూకు పూర్తి వివరములను తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 4/77 | ఆమోదించడమైనది. |
| 5/78 | ఆమోదించడమైనది. |
| 6/79 | ఆమోదించడమైనది. |
| 7/80 | ఆమోదించడమైనది. |
| 8/81 | ఆమోదించడమైనది. |
| 9/82 | రికార్డు చేయడమైనది. |
| | **అదనపు అంశము:** |
| 10/83 | ఆమోదించడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ, 19/11/24
విజయవాడ నగరపాలక సంస్థ.

19/11/24 M3 i/c 19/11/24

ఎజెండా లోని 9/82 వ అంశమునకు అనుబంధం:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1-9-2024 నుండి 30-9-2024 వ తేదీ వరకు జమ ఖర్చు వివరములు (1)

| వ. నెం. | వివరములు | 1-9-2024 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30-9-2024 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 16,58,75,417 | 10,19,19,356 | 26,77,94,773 | 23,97,47,023 | 2,80,47,750 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 77,86,073 | 42,11,034 | 1,19,97,107 | 46,52,000 | 73,45,107 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 12,91,60,485 | 8,62,93,443 | 21,54,53,928 | 9,08,54,016 | 12,45,99,912 |
| 3 | అమృత్ పధకము | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 5,19,74,324 | 0 | 5,19,74,324 | 0 | 5,19,74,324 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 206,16,56,572 | 0 | 206,16,56,572 | 0 | 206,16,56,572 |
| 6 | **ఇతర ఫండ్స్** | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,60,993 | 0 | 4,60,993 | 0 | 4,60,993 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 3,72,798 | 0 | 3,72,798 | 0 | 3,72,798 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 14,93,655 | 0 | 14,93,655 | 0 | 14,93,655 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,58,371 | 0 | 2,58,371 | 0 | 2,58,371 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 12,65,110 | 0 | 12,65,110 | 0 | 12,65,110 |
| 6 | రే (RAY) | 1,18,60,591 | 0 | 1,18,60,591 | 0 | 1,18,60,591 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,56,723 | 0 | 32,56,723 | 0 | 32,56,723 |
| 8 | రోడ్లు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 2,31,54,071 | 0 | 2,31,54,071 | 1,64,73,759 | 66,80,312 |
| 9 | బుడమేరు ఫ్లడ్ రిలీఫ్ ఫండ్ | | 15,00,00,000 | 15,00,00,000 | 12,99,61,421 | 2,00,38,579 |
| 10 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 49,082 | 0 | 49,082 | 0 | 49,082 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1-9-2024 నుండి 30-9-2024 వ తేది వరకు జమ ఖర్చు వివరములు ②

| వ. నెం. | వివరములు | 1-9-2024 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30-9-2024 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 11 | లబ్ధిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 5,43,355 | 0 | 5,43,355 | 0 | 5,43,355 |
| 12 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,42,569 | 0 | 17,42,569 | 0 | 17,42,569 |
| 13 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,42,482 | 0 | 2,42,482 | 0 | 2,42,482 |
| 14 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 8,585 | 0 | 8,585 | 0 | 8,585 |
| 16 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| 17 | యం పి ఫండ్స్ (M.P.Grant) | 23,83,807 | 0 | 23,83,807 | 0 | 23,83,807 |
| 18 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 11,65,126 | 0 | 11,65,126 | 0 | 11,65,126 |
| 19 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 20 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 31,881 | 0 | 31,881 | 0 | 31,881 |
| 21 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 12,10,188 | 0 | 12,10,188 | 0 | 12,10,188 |
| 22 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 3,31,732 | 0 | 3,31,732 | 0 | 3,31,732 |
| 23 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 50,60,788 | | 50,60,788 | 0 | 50,60,788 |
| 24 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 25 | దుర్గగుడి అభివృద్ధి నిధులు (దసరా మెయిన్ టెన్స్) | 12,55,838 | | 12,55,838 | 7,38,863 | 5,16,975 |

| 1-9-2024 నుండి 30-9-2024 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | (3) |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ.) |
| 1 | పన్నులు | 8,61,17,238 |
| 2 | ఇతర పన్నులు | 2,91,86,307 |
| 3 | వృత్తి పన్ను | 1,81,74,045 |
| 4 | ఇతరములు | 5,47,35,209 |
| | **మొతం** | **18,82,12,799** |
| | **ఖర్చులు** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 16,14,63,637 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 37,70,039 |
| 3 | గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు మరియు కో ఆప్టెడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్ | 4,38,300 |
| 4 | జీత భత్యములు | 93,38,437 |
| 5 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 32,91,378 |
| 6 | ఇ.ఎస్.ఐ చెల్లింపులు | 6,57,388 |
| 7 | జి ఎస్ టి చెల్లింపులు | 60,28,999 |
| 8 | వాహనముల అద్దె చెల్లింపులు | 2,99,912 |
| 9 | హార్టికల్చర్ సెక్షన్ "సి" బిల్లులు | 2,05,991 |
| 10 | వాయిస్ సెక్షన్ "సి" బిల్లులు | 34,985 |
| 11 | యు. సి. డి. సెక్షన్ "సి" బిల్లులు | 3,92,000 |
| 12 | హెల్త్ సెక్షన్ "సి" బిల్లులు | 15,81,766 |
| 13 | లీగల్ సెల్ సెక్షన్ "సి" బిల్లులు | 66,600 |
| 14 | ఎస్టేట్ సెక్షన్ "సి" బిల్లులు | 3,70,731 |
| 15 | ఇంజినీరింగ్ సెక్షన్ "సి" బిల్లులు | 36,93,316 |
| 16 | అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్) సెక్షన్ "సి" బిల్లులు | 1,32,129 |
| 17 | "సి" సెక్షన్ "సి" బిల్లులు | 92,628 |
| 18 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 40,302 |
| 19 | టెలిఫోన్ బిల్లులు | 1,13,912 |
| 20 | పోస్టల్ చార్జీలు | 9,000 |
| 21 | టెండర్ నోటిఫికేషన్ / ప్రకటనల చార్జీలు | 40,90,263 |
| 22 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 1,74,17,516 |
| 23 | పెట్రోల్ కొనుగోలు | 9,94,423 |
| 24 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 3,27,835 |
| 25 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి క్రొత్త స్తంభముల కొరకు చెల్లింపులు | 27,000 |
| 26 | ఎక్స్ గ్రేషియా చెల్లింపు | 2,00,000 |
| 27 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 6,66,303 |
| 28 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ కరెంట్ బిల్లులు | 12,12,533 |
| 29 | పి. ఆర్.ఓ.. గౌరవ వేతనము | 39,700 |
| 30 | యస్.బి.ఐ.లోన్ వడ్డీ చెల్లింపులు | 2,27,50,000 |
| | మొత్తము | **23,97,47,023** |

(4)

| విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. ల ది. 1-9-2024 నుండి 30-9-2024 వరకు పంపబడిన బిల్లుల వివరములు | | |
|---|---|---|
| వ.నెం. | వివరములు | మొత్తం (రూ.) |
| 1 | ఏ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 9,08,54,016 |
| 2 | ఆర్ & బి వారికి చెల్లింపులు | 43,55,420 |
| | మొత్తము | 9,52,09,436 |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

28/10/24
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

28/10/24
M3 i/c

28/10/24
Supdt.